**భా. వ్య. ప. మం. -భారతీయ మొక్కజొన్న పరిశోధన సంస్థ,**

**పీఏయూ క్యాంపస్, లుధియానా**

**మరియు**

**అఖిలభారత సమన్వయ మొక్కజొన్న పరిశోధన పథకం,**

**పీజెటియెస్ఏయూ, హైదరాబాద్.**

**<u>కరోనా (COVID-19)వ్యాప్తి చెందుతున్న తరుణంలో</u> <u>స్వీయ నియంత్రణ పాటిస్తున్న మొక్కజొన్న రైతులుకు సూచనలు మరియు సలహాలు</u>**

రబీలో పండించే మొక్కజొన్నధాన్యం అధిక దిగుబడి, నాణ్యమైన గింజ (బరువులో మరియు పరిమాణంలో) కారణంగా ముడి పరిశ్రమలకు ఎంతో విలువైనది. రబీ సీజన్లో రెండవ ముందస్తు అంచనా ప్రకారం మొక్కజొన్న15.54 లక్షల హెక్టార్ల విస్తీర్ణం లో సాగు చేయబడి 82.19 లక్షల టన్నులు ఉత్పత్తి ని అంచనా వేయడం జరిగింది. రబీ మొక్కజొన్న సాగుబడిలొ బీహార్ 18% అధిక విస్తీర్ణంలో 278 వేల హెక్టార్లలలొ సాగు చెయ బడూతూ మొదటీ స్థానం లొను, తర్వాత పశ్చిమ బెంగాల్ 211 వేల హెక్టార్లు విస్తీర్ణం తొ (14%) రెండవ స్థానం లొను,మరియు మహారాష్ట్ర 198 వేల హెక్టార్లు విస్తీర్ణం తో( 13%) మూడవ స్థానంలొ ఉన్నాయి. రబీ మొక్కజొన్నసాగులొ ఆదరణ పెరుగుతున్న ఇతర రాష్ట్రాలను చూస్తే ఆంధ్రప్రదేశ్ (183వేలు హెక్టార్లు), తమిళనాడు (181 వేలు హెక్టార్లు), తెలంగాణ (163 వేలు హెక్టార్లు), గుజరాత్ (129 వేలు హెక్టార్లు), కర్ణాటక (87 వేలు హెక్టార్లు), ఉత్తర ప్రదేశ్ (59 వేలు హెక్టార్లు), మరియు రాజస్థాన్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా మొదలైనవి ప్రాచుర్యం లొ ఉన్నాయి . రబీ మొక్కజొన్నలొ ఆంధ్రప్రదేశ్ 7678 కిలోలు / హెక్టారు ఉత్పాదకతతొ మొదటీ స్థానంలొ ఉంటే, ఆ తర్వాత తమిళనాడు ( 5468 కిలోలు/ హెక్టారు), తెలంగాణ ( 5383 కిలోలు/ హెక్టారు), పశ్చిమ బెంగాల్ ( 5158 కిలోలు/ హెక్టారు) రాష్ట్రాలు అత్యధిక ఉత్పాదకతను నమోదు చేసాయి . భారతదేశం మొత్తనికి సరిపడే మొత్తం సంకర విత్తనం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలొ ప్రధానంగా రబీ సీజన్లో ఉత్పత్తి అవుతుంది. ఈ మధ్యకాలంలో, పశ్చిమ బెంగాల్ కూడా ఒక ముఖ్యమైన విత్తనోత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చెందినది

**పట్టిక 1: వివిధ రాష్ట్రాల్లో రబీ మొక్కజొన్న విస్తీర్ణం (000 హెక్టార్లు) మరియు ప్రస్తుత పంటవృద్ధిదశ 2019-20**

| రాష్ట్రాలు | విస్తీర్ణం( 000హె) | ప్రస్తుత పంటవృద్ధిదశ |
|---|---|---|
| బీహార్ | 278.4 | గింజకట్టే దశ |
| పశ్చిమ బెంగాల్ | 210.6 | గింజకట్టే దశ |
| మహారాష్ట్ర | 198.3 | కోతదశ |
| ఆంధ్రప్రదేశ్ | 183.0 | కోతదశ |
| తమిళనాడు | 180.7 | కోతదశ కోతదశ |
| తెలంగాణ | 163. 0 | నూర్పిడి దశ |
| గుజరాత్ | 129. 4 | నూర్పిడి దశ |
| కర్ణాటక | 87.4 | కోత దశ |
| ఉత్తర ప్రదేశ్ | 59.0 | గింజకట్టే దశ |
| ఇతరులు | 64.6 | గింజకట్టే దశ / కోతదశ |
| **అఖిల భారతదేశం** | **1554.4** | |

అందువల్ల, ఈ స్వీయ నియంత్రణ కాలంలో కొవిడ్-19 నుండి భద్రతతో పాటు మొక్కజొన్న పంటను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు రైతులు పాటించే విధంగా వ్యవసాయ అధికారులు సూచనలు మరియు సలహాలు ఇవ్వాలి.

**పెనిన్సులర్ జోన్ (మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక)**

పెనిన్సులర్ జోన్ రబీ మొక్కజొన్న ఉత్పత్తికి అనువైనవాతావరణం కలిగి ఉండడంవలన , సుమారు 8 లక్షల హెక్టార్లలో పంటను పండిస్తున్నారు. పంటను ముఖ్యంగా కోళ్ళ దాణా మరియు పిండి పరిశ్రమలలో వినియోగిస్తున్నారు. ఈ జోన్ లో ప్రస్థుతం మొక్కజొన్న పంట కోతదశలో ఉంది, అయితే ముఖ్యంగా విత్తనోత్పత్తి చెపట్టే ప్రాంతాలలో పంటకోతలు ఇప్పటికే ప్రారంభమైన నేపధ్యంలో, ధాన్యం కోత, మరియు నూర్పిడి కార్యకలాపాలను స్వీయ నియంత్రణ అమలును కొంతవరకు ప్రభావితం చేస్తుంది. అవేకాక విత్తనోత్పత్తి, ప్రాసెసింగ్, ప్యాకింగ్ మరియు రవాణా కూడా ప్రభావితమవుతాయి. ఏదేమైనా , కోత మరియు ప్రాసెసింగ్ ఆపరేషన్లు యాంత్రీకరణ ద్వారా చేపట్టడం వలన కూలీల సమూహ కార్యకలాపాలు లేకుండా ఆపరేషన్లు త్వరిత గతిన పూర్తి చేయబడతాయి. అనేక సందర్భాల్లో

విత్తనోత్పత్తి మరియు ప్రాసెసింగ్ ప్లాంట్లు భౌతికంగా వేరు చేయబడడం గమనించవచ్చు.రెండు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ) స్వీయ నియంత్రణ కారణంగా అంతఃరాష్ట్రాల మధ్య విత్తనాల సరఫరాకు ఆటంకం ఉండకుండ క్రొత్త పరికరాలను (హార్వెస్టర్లు) అనుమతించబడాలి. దీనితో కోత మరియు నూర్పిడి కార్యకలాపాలను సులభతరంగా చేయవచ్చు. హార్వెస్టర్ల ఆపరేటర్లు, విత్తన రవాణా కొరకు వాహన చోదకులు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వెళుతున్నందున, కోవిడ్ 19 వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున డ్రైవర్లు / ఆపరేటర్లు కఠినమైన స్వీయ నియంత్రణ పాటించి ప్రజలతో కలవకుండా పంటకోత కార్యకలాపాలను చేపట్టడానికి అనుమతించాలి. ఏప్పటికప్పుడు వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిశీలించి కరోనా సోకకుండా సాంఘిక దూరం, ముసుగు మరియు స్వయం పరిశుభ్రత కోసం భద్రతా చర్యలుతీసుకొవాలి. మొక్కజొన్నను కోయడం మరియు సరిగా ఎండబెట్టడం చెసినతరువాత మాత్రమే మార్కెటింగ్ చేయాలి. కోత మరియు ఇతర క్షేత్ర కార్యకలాపాలకు స్థానికంగా తెలిసిన మరియు అందుబాటులో ఉన్న కూలీలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలి, తద్వారా కూలీల కదలికలను నివారించ గలము. విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను పరిమితి సిబ్బందితో బ్యాచ్లలో పనిచేయడానికి అనుమతించాలి, సామాజిక దూరం మరియు సరైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. విత్తన ప్రాసెసింగ్ మరియు ప్యాకెటింగ్ పూర్తయిన తర్వాత ఖరీఫ్ మొక్కజొన్న ప్రాంతాలకు రవాణా చేయడానికి ముందు విత్తన ప్యాకెట్లను క్రిమిసంహారక మందులతో శుభ్రపరచుకొవాలి. విత్తన కంపెనీలు తమ విత్తన గోడౌన్లను క్రిమిసంహారక మందులతో శుభ్రపరచుకొవాలి. మరియు విత్తన ప్యాకెట్లను తయారు చేసే కార్మికులకు 60% ఆల్కహాల్ ద్రావణం ( శానిటైజర్) తో శుభ్రపరచుకొనేలా సూచనలుఇవ్వాలి. విత్తనాలు మరియు విత్తన ప్యాకెట్లు డీలర్ స్థాయి నుండి రైతులకు సక్రమంగా అందేలా జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

పెనిన్సులర్ ఇండియాలో, ధాన్యం పండించిన తరువాత కోత, నూర్పిడి మరియు ఎండబెట్టడం లో రైతులు సమస్యలను ఎదుర్కొంటారు. తదుపరి మార్కెట్లో సరైన ధర పలకక ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది. పంటకోత, ప్రాసెసింగ్ చేపట్టడంలో రైతులు వివిధసమస్యలను ఎదుర్కొంటారు దానితొ సరైన గిట్టుబాటుధర లేక తక్కువ ధరకు పండించిన ధాన్యం అమ్మవలసి వస్తుంది. మద్దతు ధరకు గ్రామాలలో రైతులనుండి మొక్కజొన్న ధాన్యం సేకరించేలా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఇలాంటి చర్యలు చేపట్టడం మరియు మొక్కజొన్న ధాన్యాన్ని గ్రామాలలోనే గిట్టుబాటుధరలో రైతులనుండి సేకరించడం జరుగుతోంది. వడగండ్ల వర్షం కారణంగా ఎక్కడైనా పంట నష్టం జరిగితే ప్రభుత్వం అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలి.